**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189




# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 226 | volume: 1, Issue:226 | ఆదివారం 15 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## గద్వాలలో వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి పెళ్లి వేడుక...**
**-సాయి సాకేత్ రెడ్డి ఐశ్వర్యలకు ఆశీర్వాదాలు....**
**-ప్రముఖుల సమక్షంలో ఘనంగా వివాహం...**

**గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలలో జరిగిన వివాహ వేడుకలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి మరియు ఐశ్వర్యల వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నూతన దంపతులకు సంతోషకరమైన జీవితాన్ని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు అతిథులు పాల్గొని నూతన దంపతులను అభినందించారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో అతిథులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడంతో వివాహ వేడుకకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. నూతన దంపతులకు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీరజవాన్లకు
## నివాళులు అర్పించిన ఉపరాష్ట్రపతి



**ధర్మశాల:** భారత ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ ధర్మశాలలోని స్టేట్ వార్ మెమోరియల్ వద్ద వీరజవాన్లకు పుష్పాంజలి ఘటించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను స్మరించుకుంటూ ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం సేవలందించిన వీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఉపరాష్ట్రపతి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్ పర్వతాలు, లోయలు దేశానికి ఎన్నో తరాల సైనికులను అందించాయని అన్నారు. ఆ ప్రాంతం నుంచి వచ్చిన సైనికులు చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చాయని పేర్కొన్నారు. దేశ రక్షణలో వారు చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. మన సైనికులు చూపిన ధైర్యం, త్యాగం దేశ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని ఉపరాష్ట్రపతి తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వారి సేవలను దేశం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. వీరజవాన్ల త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడం గొప్ప బాధ్యత అని, సైనికుల త్యాగం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ అన్నారు. దేశం కోసం సేవ చేయాలనే విలువలను యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## గ్యాస్ కొరత వేళ బ్లాక్ మార్కెటింగ్‌పై చర్యలు



**లక్నో:** గ్యాస్ కొరత నేపథ్యంలో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వారిపై ఉత్తరప్రదేశ్ ఆహార, పౌర సరఫరాల శాఖ కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో ఆరుగురిని అరెస్ట్ చేసి 24 మందిపై కేసులు నమోదు చేశారు. పశ్చిమాసియాలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా హోర్ముజ్ జలసంధి గుండా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడినట్లు వార్తలు రావడంతో దేశంలో గ్యాస్ కొరతపై పుకార్లు వ్యాపించాయి. ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ ప్రజల్లో ఆందోళన పెరగడంతో గ్యాస్ సిలిండర్లకు డిమాండ్ అధికమైంది. ఈ పరిస్థితిని కొందరు డిస్ట్రిబ్యూటర్లు మరియు మధ్యవర్తులు ఆసరాగా చేసుకుని గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అధిక ధరలు చెల్లించిన వారికి గ్యాస్ సిలిండర్లను అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో లక్నో నగరంలో మొత్తం 1,483 ప్రాంతాల్లో ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో నాలుగు కేసులు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లపై, మరో 20 కేసులు ఇతర వ్యక్తులపై నమోదు చేశారు. మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ఉత్తరప్రదేశ్ ఆహార, పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. పుకార్లను నమ్మవద్దని ప్రజలకు సూచిస్తూ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాట్ల పరిశీలన



**-ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈనెల 22న ప్రారంభం...**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్...**
**-పరిశ్రమ ప్రారంభానికి అధికారులు వేగంగా ఏర్పాట్లు...**

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈనెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభించనున్న నేపథ్యంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న పనుల గురించి వివరాలు తెలుసుకున్న మంత్రి, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నర్మెట్టలో ఏర్పాటైన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రాంతీయ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం లభించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం అందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభం తర్వాత స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని తెలిపారు. రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని తెలిపారు.

## ఇరాక్‌లో విమాన ప్రమాదం అమెరికా వైమానిక దళ అధికారి మృతి




**-కేసీ 135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో విషాదం...**
**-మొత్తం ఆరుగురు సిబ్బంది మృతి చెందిన ఘటన...**
**-పైలట్ అరియానా బూషే మరణంపై సంతాపం...**

**బాగ్దాద్:** పశ్చిమ ఇరాక్‌లో జరిగిన విమాన ప్రమాదంలో అమెరికా వైమానిక దళానికి చెందిన పైలట్ ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా ఎ. బూషే మృతి చెందినట్లు సమాచారం. కేసీ□135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న మొత్తం ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. సైనిక విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం అమెరికా వైమానిక దళాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా బూషే తన సేవా కాలంలో ఎంతో నిబద్ధతతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారు. ఆమెకు విమానయానంపై అపారమైన ఆసక్తి ఉండేదని, విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేసేవారని సహచరులు గుర్తుచేసుకున్నారు. విమాన ప్రమాదం ఎలా జరిగింది అనే అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సైనిక విధుల్లో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి అమెరికా వైమానిక దళ అధికారులు నివాళులర్పించారు. అరియానా బూషే మృతి పట్ల సహచరులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతి కాల్ సైన్ వెనుక ఒక వ్యక్తి జీవితం, కుటుంబం, కలలు ఉంటాయని గుర్తుచేసుకుంటూ ఆమెకు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రీన్ కార్డుల కోసం చోరీల డ్రామా




**వాషింగ్టన్:** అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వీసా మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై 11 మంది భారతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రీన్ కార్డులు పొందేందుకు చోరీలు జరిగాయన్నట్లు నాటకాలు ఆడినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దోపిడీ ఘటనల్లో తాము బాధితులమని కట్టుకథలు అల్లి యూ వీసా పొందేందుకు ప్రయత్నించినట్లు అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. హింసాత్మక నేరాల్లో బాధితులైన విదేశీయులు అమెరికాలో చట్టబద్ధంగా ఉండేందుకు యూ వీసాకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ కేసుకు సంబంధించి మసాచుసెట్స్, కెంటకీ, ఒహాయో తదితర రాష్ట్రాల్లో 11 మంది భారతీయులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వీరిలో ఒకరిని భారత్‌కు డిపోర్ట్ చేయగా మరో ఆరుగురిని కోర్టులో హాజరుపరచి విడుదల చేశారు. మిగతా నలుగురిని రిమాండ్‌లో ఉంచారు. నిందితులు ముఠాగా ఏర్పడి ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు, ఇతర స్టోర్ల వద్ద దోపిడీలు జరిగినట్లు చూపించి తరువాత తాము బాధితులమంటూ యూ వీసాలకు దరఖాస్తు చేసే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో నేరం నిరూపితమైతే నిందితులకు ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 2.5 లక్షల డాలర్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## వ్యవసాయ కార్మికుల ఉద్యమ( ఉద్యృతి) బలోపేతం కోసం ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు

**–అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ స్పష్టికరణ....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 14** వ్యవసాయ కార్మికుల ఉద్యమం(ఉద్యృతి) బలోపేతం కోసమే ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు కామారెడ్డి లో మార్చ్ 2425 తేదీలల్లో నిర్వహిస్తున్నట్టు అఖిలభారత



ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ తెలిపారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామం లో ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతు: వ్యవసాయ కూలీలు, కార్మికులు అంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపు ఉంది అని, పూర్తిగా వ్యవసాయ కూలీలను విస్మరిస్తున్నాయి అన్నారు. వ్యవసాయ రంగం లో యాంత్రికరణ వల్ల కూలీలకు పని దొరకక పస్తులు ఉంటు అన్నామో రామ చంద్ర అంటు ఎదిరి చూస్తున్నారు అన్నారు. ప్రధాని మోడీ కూలీల పొట్ట కొట్టడానికె ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసారని, కూలీలు అంటేనే ప్రధాని మోడీకి చిన్నచూపు చూస్తూన్నారని అన్నారు. వికసిత్ భరత్ అంటున్నా ప్రధాని మోడీ వ్యవసాయ కూలీలకోసం ఏ ఒక్క పథకం చెపట్టిన దాకాల లేదు అన్నారు. తమ హక్కుల కోసం కూలీలు వీధుల్లోకి వచ్చి కొట్లాడాలని ఆయన పిలుపు ను ఇచ్చారు.కామారెడ్డి లో ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభ వ్యవసాయ కూలీలే కీలకంగా పని చేస్తున్న అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) తన తెలంగాణ రాష్ట్ర తొలి మహాసభలను మార్చ్ 24, 25 తేదిలల్లో నిర్వహించుకుంటున్నదని ఆయన తెలిపారు. ఇట్టి మహాసభలను 24నాడు కామారెడ్డి లోని విక్లీ మార్కెట్ లో జరిగే బహిరంగ సభలో ఇల్లందు లో 5సార్లు ఎం.ఎల్.ఏ. గా గెలిచినా మాజీ ఎం.ఎల్.ఏ గుమ్మడి నర్సయ్య ముఖ్యఅతిథి గా హాజరై ప్రారంభిస్తారన్నారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు, నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్ లు ప్రసంగిస్తారు అన్నారు. రెండవ రోజు 25న, ప్రతినిధుల సభ మున్నూరు కాపు సంఘం కళ్యణమండపం లో జరగనున్నదని, ఇట్టి ప్రతినిధులసభను ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు ప్రారంభిస్తారు అన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి విజయరామరాజు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్ లు ప్రసంగిస్తరన్నారు అన్నారు. మహాసభ లలో జరిగిన కార్యక్రమాల రిపోర్ట్స్ పై రివ్యూ, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడం, నూతన కార్యవర్గం ఎంపిక ఉంటుంది అన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, మండల నాయకులు ఎం లింబాద్రి, ఇ గంగాధర్, ఏఐపికెఎంఎస్. మండల నాయకులు కే రామన్న, గట్టు కిరణ్, జె రాజు, ఎస్.కె. రపిక్ , షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల గుడిసెల వలన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు దుర్వాసనతో నానా ఇబ్బందులు



**ఎల్లారెడ్డిపేట మార్చి 14:( మన వార్తా ప్రతినిధి)** రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ నగర్ కాలనీ కుమ్మరి కుంట్ల వద్ద వేసిన పందుల గుడిసె కారణంగా కాలనీ వాసులకు,అటు వైపుగా వెళ్లి వచ్చే ప్రజలకు,స్కూల్ పిల్లలకి విపరీతమైన దుర్వాసన తో పాటు అనారోగ్యానికి గురవుతున్న కారణంగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ కు అంబేద్కర్ చైతన్య యూత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది..ఆ యొక్క పందుల గుడిసెను అతి తొందరలో అక్కడినుండి తీసివేసి సమస్యకి పరిష్కారం కల్పిస్తామని గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి మరియు పాలక వర్గం మాటివ్వడం జరిగింది

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్ సుజాత



**ఎల్లారెడ్డిపేట మార్చి 14 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత ఎస్సై రాహుల్ రెడ్డి లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుజాత మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు.ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు తేదీ 14.03.2026 నుండి 15.04.2026 వరకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట నందు ఉదయం . 9:30 గంటల నుండి మధ్యాహ్నం. 12:30 వరకు పరీక్ష లు నిర్వహించబడుతాయని పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని ఐదుగురు (5) లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా చేరడం నిషేధమన్నారు తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, ఇతర అనధికార వ్యక్తులు అక్కడ తిరగడం నిషేధమని లౌడ్‌స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు లేదా శబ్దం కలిగించే పరికరాల వినియోగం నిషేధమని ఫోటోకాపీ/జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు మొబైల్ ద్వారా పరీక్షలకు సహాయం చేసే కార్యకలాపాలు పరీక్ష సమయాల్లో మూసివేయాలని ఆయన సూచించారు పై ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు, ప్రజలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పోలీస్ శాఖకు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా సహకరించవలసిందిగా ఎస్సై రాహుల్ రెడ్డి ఇలా అన్నారు

## డిచ్పల్లి కెఎన్ఆర్ గార్డెన్ లో కల్యాణ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) మార్చి 14**ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి సార్ గారి చేతుల మీదుగా డిచ్పల్లిలో కె ఎన్ ఆర్ గార్డెన్ లో సిరికొండకు సంబంధించిన 6 కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడం జరిగినది. ఇందులో సిరికొండ ఉపసర్పంచ్ గ్యామ శోభన్. గ్రామ అధ్యక్షులు దిగంబర్ మరియు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మొట్టల రాము మరియు సీనియర్ నాయకులు దేగం సాయన్న. తదితరులు పాల్గొనడం జరిగినది లబ్ధిదారులు. 1. బెజ్జవరం అపర్ణ మమత. 2 బాదావత్ సులోచన గీని. 3 మంగలి శ్రీయ గంగామణి. 4 మాలావత్ మౌనిక జ్యోతి. 5 కులిప్యాక రాజమణి గంగు. వీళ్ళందరికీ కలిపి ఒక్కొక్కరు చొప్పున 100116 రూపాయలు చొప్పున ఐదు లక్షల ఐదుగురికి కలిపి 500580 రూపాయలు అందజేయడం జరిగింది.

## వేసవికాలం దృష్ట్యా పంటపోలాలకు నీటి ఏద్దటి లేకుండా చూడాలి





**బెజ్జంకి,మార్చి 14(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోనీ గాగిల్లాపూర్ గ్రామంలోని పంట పొలాలకు వచ్చే వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి కాకుండా నీళ్లు వదలమని శనిగరం సర్పంచ్ కి,శనిగరం ప్రాజెక్టు ఏడి,ఏ ఈ లకు గాగిల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు, గ్రామ రైతులతో కలిసి రైతులకు నీటి ఏద్దటి లేకుండా చూడాలని తెలుపగా వారు వెంటనే స్పందించి శనివారం గాగిల్లాపూర్ గ్రామ వాగులోకి వచ్చే కాలువకు తూము తెరిచి నీళ్లు వదలడం జరిగింది.అడిగిన వెంటనే నీటి సమస్యను పరిష్కరించిన వారికీ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి శంకర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొమ్మరవేణి సంతోష్,వార్డు సభ్యులు బాలయ్య, రైతులు బద్దం సుధాకర్ రెడ్డి, పైడిపల్లి శంకరయ్య, బద్దం రమణ రెడ్డి, ఏలేటి శీను, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం



**–అమరవాది లక్ష్మీనారాయణకు సంపూర్ణ మద్దతు....**

**గజ్వేల్ మార్చ్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా. రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తనకు ఆంజనేయులు,జిల్లా వ్యవస్థపాక కన్వీనర్ మంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్,సీనియర్ నాయకులు తడక లింగమూర్తి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో ముగ్గురు పోటీ చేస్తున్నారని ఈ నెల 17 వ తారీఖున ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొని అమరవాది లక్ష్మీనారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా అందరిని కోరుకుంటూ అమరవాది లక్ష్మీనారాయణ నాయకత్వంలోనే ఆర్యవైశ్యులకు మేలు జరుగుతుందని, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటడానికి, సమాజ అభివృద్ధికి తన గెలుపు అవసరమని, గత ప్రభుత్వం ఉప్పల్ బాగాయత్ లో ఆర్యవైశ్యులకు కేటాయించిన స్థలం కోసం వారు చేసిన కృషి మరువలేనిదని తిరుపతితో పాటు వివిధ ప్రాంతాల్లో ఆర్యవైశ్య భవనాలు నిర్మించడంతో పాటు పేద ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తూ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న అమరవాది లక్ష్మీనారాయణకు అండగా ఉండి తన గెలుపులో మనమంతా భాగస్వామ్యం అవుదామని పిలుపునిస్తూ, అనుభవం లేని వారి మాటలు పట్టుకొని ఓటును వృధా చేసుకోవద్దని కచ్చితంగా అమరవాది లక్ష్మీనారాయణకు అందరూ ఓటు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మంకాల నవీన్ కుమార్, అయిత పురుషోత్తం,పుల్లూరి శివకుమార్,గంప కృష్ణ మూర్తి,పోకల రాజేశం, బుద్ధ సత్యం, జూలురి రంగయ్య, జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి వెంకటేశం, హరి కిరణ్, వంగపల్లి శ్రీనివాస్, గంప కృష్ణ, సదానందం,తేరాల మారుతి,, ఉప్పల పాండురంగం, ,రాజేశం,శివ, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ రాజయ్య మరణంఎఐటియుసికార్మిక సంఘానికి తీరనిలోటు



**గజ్వేల్ మార్చ్ 14 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఆర్.ఎన్.ఆర్ కాలనీ వేముల గట్టు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడుసుతారి రాజయ్య అకాల మరణం చెందడం కార్మిక వర్గానికి తీరనిలోటని ఏఐటియుసి జిల్లా భవన నిర్మాణ సంఘం ప్రదనకార్యదర్శి శివలింగ కృష్ణ అన్నారు అనంతరం వారి పార్థివదేహాన్ని వేముల గట్టు భవన నిర్మాణ కార్మిక సంఘంతొకలిసిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది వారి కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ఎఐటియుసి కార్మిక సంఘం ఎల్లవేళలా అండగా ఉంటాదని హామీ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వేముల గట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జంగిటి మల్లేశం కార్యదర్శి పెటబాబు సహాయ కార్యదర్శి దాతర్పల్లి నర్సింహులు మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది

## గ్లాకోమా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**మధిర, మార్చి14(మనవార్త ):**ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా (మార్చి 8-14) గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ వరకు జరిగింది.ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాల్మాలజిస్టు డా. రాజశేఖర్, పిహెచ్‌సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి, సిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఈఓ గోవింద్, సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, లంక కొండయ్య పాల్గొన్నారు.రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డా. అనంతయ్య, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపును నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ...



**శంకరపట్నం:మార్చి14(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో శనివారం వివిధ గ్రామాల పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,కార్యకర్తలు,ముస్లీంలు పాల్గొన్నారు.

## పాడైన మొబైల్‌లు, టీవీలు ఎక్కడ పడితే అక్కడ వేయొద్దు




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 14 మన వార్త:**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15న ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సేకరణ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ రోజు ప్రత్యేకంగా ఈ-వేస్ట్ సేకరణకు కేటాయించబడిందని మున్సిపల్ అధికారులు తెలిపారు.నేటి ఆధునిక కాలంలో ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, టెలివిజన్లు, చార్జర్లు, బ్యాటరీలు, రిమోట్లు, మిక్సీలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు వంటి పరికరాలు విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. కాలక్రమేణా అవి పాడవడం లేదా పనికిరాకపోవడం వల్ల చాలా మంది వాటిని సాధారణ చెత్తతో పాటు బయటకు పడేస్తున్నారు. ఇలా పడేసే ఎలక్ట్రానిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోవడం వల్ల నేల కాలుష్యం పెరగడంతో పాటు, వాటిలో ఉండే హానికర రసాయనాలు నీటిలో కలిసే ప్రమాదం ఉంది. దీని ప్రభావం మన ఆరోగ్యంపై కూడా పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మున్సిపల్ అధికారుల ప్రకారం, ఈ డ్రైవ్ ప్రధాన ఉద్దేశ్యం పర్యావరణాన్ని రక్షించడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడం మరియు ప్రజల్లో అవగాహన పెంచడం అని తెలిపారు. సాధారణ చెత్తతో కలిసి ఈ-వేస్ట్‌ను పడేయడం వల్ల భూమి, గాలి, నీటి కాలుష్యం పెరగడం మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ, మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల నివాసితులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంట్లో ఉన్న పాత మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ భాగాలు, టెలివిజన్లు, చార్జర్లు, బ్యాటరీలు, వైర్లు, రిమోట్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కియోస్క్‌ల వద్ద అందజేయాలని సూచించారు."పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత. మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు పనికిరాకపోయినప్పుడు వాటిని ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా, సరైన విధంగా రీసైక్లింగ్ చేయడానికి అందజేయాలి. ఇలా చేస్తే పర్యావరణాన్ని రక్షించడంలో మనం భాగస్వాములవుతాముఅని అధికారులు పేర్కొన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్ పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని భావిస్తున్నారు. ప్రజలు చైతన్యంతో ముందుకు వచ్చి సహకరిస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతమవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.అందువల్ల మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ వద్ద ఉన్న ఈ-వేస్ట్‌ను కియోస్క్‌ల వద్ద అందజేసి పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చేరుకు...



**చేగుంట మార్చి 14 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో సుమారు 60 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు, 30 లక్షల వ్యయంతో నిర్మించే మురుగు కాలువలను, 30 లక్షల వ్యయంతో మండల ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వివోఏ భవనాలను ఆయన పరిశీలించారు, అనంత చేగుంట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ మొబైల్ షాపును ప్రారంభించారు దుకాణ యజమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేగుంట మేజర్ గ్రామపంచాయతీ 14 వార్డులలో అభివృద్ధి పనులు జిపి నిధులనుండి చర్చించి చేపట్టడం జరుగుతుందని చేగుంట మండల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు గతంలో మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయాంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అదే తరహాలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చేగుంట మండల కేంద్రంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ముఖ్యంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేసిన కృషి చేయడం జరుగుతుందని తెలిపారు స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో జిపి నిధుల నుండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయడం జరుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ గారితో పాటు స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంచాయతీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**–పేదవారి ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...**

**ఎల్కతుర్తి, మార్చి 14 మన వార్తా ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లె గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బుసరి రామారావు – రమ దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సుకినే సంతాజీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, ప్రతి పేదవాడి ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లభించడం తమ కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని లబ్ధిదారులు బుసరి రామారావు, రమ తెలిపారు. "మా సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది" అని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హింగే సంతాజీ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, లోలేట చిరంజీవి, అంబీరు గోపాల్, కుడితాడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరగడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.



## రంజాన్ సందర్భంగా లబ్ధిదారులకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన



**–మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 14 మన వార్త** :తుర్కపల్లి బొల్లారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి బొల్లారం ప్రాంతంలోని జామా మసీద్‌లో లబ్ధిదారులకు రమజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు అవసరమైన సరుకులతో కూడిన రమజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం మానవత్వం, సహనం, పరస్పర సహకారం మరియు దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు సోదరభావంతో కలిసి జీవించాలని, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, హఫీజుల్లా, శోభన్, దేవేందర్, లోకేష్, యాదగిరి, లింగారెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొని కార్యక్రమం నిర్వహణలో సహకరించారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. రంజాన్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి



**రాయపోల్ మార్చి 14 మన వార్త):** విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి, ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ (ఫోటో క్యాప్చర్) విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న విధంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. శనివారం రాయపోల్ మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాయపోల్, అనాజీపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు ఉపాధి అవకాశాలు తగ్గించే విధంగా అనేక మార్పులు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచిందని ఆరోపించారు. దానిని విబిజీ రాంజీ పేరుతో కొత్త పథకంగా మార్చడం దురుద్దేశపూరితమని విమర్శించారు. పని ప్రదేశాల్లో కార్మికుల ఫోటోలు తీసే విధానాన్ని అమలు చేయడం వల్ల లక్షలాది మంది కార్మికులు పని దినాలను కోల్పోతున్నారని తెలిపారు. .అదేవిధంగా 2026–27 బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులను సుమారు 10 వేల కోట్ల రూపాయలు తగ్గించడం పేదలపై అన్యాయం అని ఆయన అన్నారు. గతంలో ఈ పథకంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ముందుగా 40 శాతం చెల్లించిన తర్వాతనే కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు విడుదల చేసే విధంగా మార్పులు చేశారని తెలిపారు. పని పూర్తయిన తర్వాత కూడా ఆ పనిని రద్దు చేసే అధికారం కేంద్రానికి ఇవ్వడం వల్ల పేదలకు కూలి డబ్బులు అందకపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ కూలిని రూ.600 లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పొట్టేల స్వామి, నాగరాజు, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక...



**రామాయంపేట, మార్చి 14( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని 8 మరియు 10వ వార్డులలో శనివారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజులు హాజరై పనులను చేపట్టారు, 8, 10 వార్డుల్లోని వీధులను శుభ్రం చేయడంతో పాటు, డ్రైనేజీలను క్లీన్ చేయించారు. పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు, ప్రతి ఇంట్లో తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలందరూ సహకరించాలని, చెత్తను వీధుల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని గజవాడ లావణ్య నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు,ు కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, మద్దెల మాధవిరమేష్, భైరం స్వప్న కుమార్ , చౌదరి చరిత, జంగంపల్లి శంకర్ గౌడ్, దేవుని రంజిత్ , మున్సిపల్ అధికారులు ఆర్పీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవార్డు అందుకున్న అల్వాల్ యువ సామాజిక కార్యకర్త పద్మిని




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చ్ 14 మన వార్త :** అల్వాల్ సర్కిల్ ప్రాంతానికి చెందిన యువ సామాజిక కార్యకర్త, తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని అందుకున్నారు. ఆమెకు ప్రతిష్టాత్మకమైన "గ్రాండ్ క్వీన్స్ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డ్స్ – 30 అండర్ 30" అవార్డు లభించింది. ఈ అవార్డును మార్చి 13, 2026న హైదరాబాద్ లోని టీ హబ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు ప్రదానం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన యువ ప్రతిభావంతులలో పద్మిని కూడా ఒకరుగా నిలవడం విశేషం. సామాజిక సేవ, మహిళా సాధికారత, యువతలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడం, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి రంగాల్లో ఆమె చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లోని టీ హబ్‌లో నిర్వహించిన అవార్డు ప్రదాన కార్యక్రమానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, యువ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో పద్మిని చేసిన సేవలను ప్రశంసిస్తూ అవార్డును అందజేసి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పద్మినికి అభినందనలు తెలిపారు. ఆమె సాధించిన ఈ గౌరవం అల్వాల్ సర్కిల్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. యువతకు ఆమె ఒక ఆదర్శంగా నిలుస్తారని వారు అభిప్రాయపడ్డారు. అవార్డు అందుకున్న సందర్భంగా పద్మిని మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల ఉన్న ఆసక్తితోనే ఈ మార్గాన్ని ఎంచుకున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళా సాధికారత, యువత అభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొంటూ సమాజానికి సేవ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పద్మిని ఈ అవార్డు అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అల్వాల్ ప్రాంతానికి చెందిన ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. మొత్తానికి యువ సామాజిక కార్యకర్తగా పద్మిని సాధించిన ఈ గౌరవం అల్వాల్ ప్రాంతానికి మాత్రమే కాకుండా యువతకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు అనారోగ్యంతో గైరాజరైన విద్యార్థి...



**చిన్న శంకరంపేట మార్చి 14 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో నేటి నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు నేడు ప్రారంభమయ్యాయి మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ మోడల్ పాఠశాలతో పాటు మిర్జాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు మండలంలో మొత్తం 477 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 476 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘం జరగకుండా స్థానిక ఎస్ఐ నారాయణ గౌడ్ పోలీసు బందోబస్ ఏర్పాటు చేశారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు పరీక్షలుకు మొత్తం విద్యార్థులు హాజరయ్యారు, తెలంగాణ మోడల్ పాఠశాలలో 222 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు, మిర్జాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 125 మంది విద్యార్థులు హాజరయ్యారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి డీప్లా రాథోడ్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలో నీటి నుండి ఏప్రిల్ 13వ తారీకు వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలో ప్రారంభం కావడం జరిగిందని నేడు తెలుగు పరీక్ష విద్యార్థులు రాయడం జరుగుతుందని మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 477 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఒక్క విద్యార్థి గైరాజరయ్యారు విద్యార్థి అనారోగ్యంతో గైరాజర్ అయినట్లు ఆయన తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని వస్తువులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఔషధ గుణాలున్న మొక్కలు నాటే కార్యక్రమం




**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 14** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కాలేజీ యొక్క బొటానికల్ గార్డెన్ ఔషధ గుణాలు మరియు స్థానికంగా పరిగె మొక్కలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి వి విజయలక్ష్మి అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా నారడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఔషధ గుణాలు ఉన్న మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు వాటిని పెంచడంలో అభిరుచిఏర్పరచుకొని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సమాజంలో సృష్టించే విధంగా ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పీవో ధర్మపురి ఐక్యూఏసి కోఆర్డినేటర్ వై ఆంజనేయులు కోఆర్డినేటర్ వాని టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ ఆది విష్ణు బిక్షమయ్య శ్రీనివాస్ మనోహర్ సుచరణ్ తదితరులు అధ్యాపక అధ్యాపకతల బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి హస్తకళలు ఎంతో ఉపయోగపడతాయి...




**చిన్న శంకరంపేట మార్చి 14 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో స్థానిక సర్పంచ్ సుజాత రమేష్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ హ్యాండీక్రాఫ్ట్ డిపార్ట్మెంట్ తరపున మహిళలకు ఉపాధి పొందడానికి వివిధ రకాల హస్త కలల నైపుణ్యం పై అవగాహన కల్పించారు. మహిళలు హస్తకళలు నేర్చుకునే సమయంలో ఒక మహిళకు 300 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందని శిక్షణ సమయంలో కావలసిన వస్తువులు అన్నీ కూడా అందించడం జరుగుతుందని మహిళలు ఇంటి వద్దనే ఉండి ఉపాధి పొందడానికి ఎంతో ఉపయోగపడుతుందని మహిళలకు వారు సూచించారు, మహిళలు ఏ విధంగా నేర్చుకోవచ్చు నేర్చుకున్న తర్వాత ఏ రకంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారో ఎల్ఈడి స్క్రీన్ పై వీడియో ప్రదర్శిస్తూ వారికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హస్తకళల కార్యాలయ అధికారి రాజారామ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇంటి వద్ద ఉంటూ ఉపాధి పొందుతూ ఆర్థికంగా కుటుంబం అభివృద్ధి చెందే విధంగా హస్తకళలో నేర్పించడం జరుగుతుందని తెలిపారు హస్తకలు నేర్చుకునే సమయంలో ఒక మహిళకు 300 రూపాయల చొప్పున ప్రభుత్వం ప్రతిరోజు చెల్లిస్తుందని 50 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ అనంతరం గుర్తింపు కార్డు లభిస్తుందని దీని ద్వారా ప్రభుత్వం 50 వేల రూపాయలు ఉచితంగా అందించడం జరుగుతుందని వారు అన్నారు అంతేకాకుండా పనులు చేసుకునే విధంగా మిషనరీ కూడా అందిస్తారని వస్తువుల తయారీ నుండి వస్తువులు అమ్మే వరకు పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో హస్తకల్లా కార్యాలయ అధికారి రాజారాం ఎన్జీవో ఫరీదా, లలిత, కామారం సర్పంచ్ సుజాత రమేష్, పంచాయతీ కార్యదర్శి సుహాసిని, మాజీ సర్పంచ్ లతా సుధాకర్, వార్డు సభ్యులు మంగమ్మ, రాములు, తో పాటు మహిళలు పాల్గొన్నారు,

## జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ నిరుపేద పెళ్లికి పట్టు వస్త్రాలు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం



**కల్వకుర్తి. మార్చ్14. మన వార్త ప్రతినిధి**మాడుగుల మండలం కలకొండ గ్రామంలో పల్లె మహేష్ అక్క పల్లె మమత వీరు దళిత సామాజిక వర్గానికి చెందినవారు చిన్నతనంలోనేతల్లిదండ్రులనుకోల్పోయారు.ఇద్దరుఅనాధలు.పల్లె మహేష్ తన సొంతం కష్టంతో తన అక్క మమత పెండ్లి చేయడం జరిగింది.పెళ్లి కార్డు జనని ఫౌండేషన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ కి ఇవ్వడం తో ఇబ్రహీంపట్నం శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో పెళ్లి జరిగింది.అక్కడికి మహేష్ ఆహ్వానం మేరకు వెంకటయ్య గౌడ్ వారి సతీమణి ఉమాదేవి వీరిద్దరూ వెళ్లి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతనపట్టువస్త్రాలుఅందజేయడంజరిగిందిఅదేవిధంగా జనని ఫౌండేషన్ తరపున 5000 రూపాయలను ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

## మానసాదేవి ఆలయాన్ని దర్శించుకున్న ఉప సర్పంచ్



**శంకరపట్నం:మార్చి14(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు రాజేష్ దంపతులతో కలిసి శనివారం బెజ్జంకి మండలంలో గల మానసాదేవి ఆలయాన్ని దర్శించుకున్నారు.గ్రామ ప్రజలు బాగుండాలని,పాడిపంటలు సిరివిల్లాలని,పదో తరగతి విద్యార్థులు టాపర్లుగా నిలవాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దండు రాజేష్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## అనారోగ్యానికి గురై డిశ్చార్జ్ అయిన యాదయ్యకు ఆర్థిక సాయం చేసిన కనుగుల జోగయ్య కన్యాకుమారి



**కల్వకుర్తి.మార్చ్14.మన వార్త ప్రతినిధి.**కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిట్టి యాదయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ కావడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి హాస్పిటల్ ఖర్చులకు సాయముగా 5000 వేల రూపాయలను అందజేయడం జరిగింది. వారిని అధర్య పడకుండా ధైర్యంగా ఉ ఒడాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు నెంబర్ సిరిసనగండ్ల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్, మట్ట శ్రీను, గొడుగు శివ, గణేష్, సైదులు,భాస్కర్, శ్రీకాంత్, వారణాసి శేఖర్, శివ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి, కేసులో నిందితుని అరెస్టు చేసిన పోలీసులు...




**నార్సింగి మార్చి 14 ( మన వార్త ప్రతినిధి)** పాత కక్షలతో జీ.ఐ వైరు కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం తో విషయం తెలియకుండా బట్టలు ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మరణించిన సంఘటన ఈనెల 8వ తేదీన నార్సింగ్ పట్టణంలో చోటుచేసుకుంది , ఈ ఘటనలో నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ చేస్తున్నట్లు రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్ తెలిపారు. శనివారం నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బీమరి సృజన, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీ.ఐ మాట్లాడుతూ మేడ్చల్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన దండ శ్యాంసుందర్ తన కుటుంబంతో నార్సింగి పట్టణ కేంద్రంలోని తన భార్య తరపు బంధువుల ఇంటికి పెళ్ళి కోసం వచ్చాడు. అయితే శ్యాంసుందర్ బంధువులు అయిన నాగరాణి, పక్కింట్లో నివాసం ఉండే తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి కి పాత కక్షలు ఉన్నాయి. తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి తన ఇంటి గోడకు ఉన్న జీ.ఐ వైర్ కు విద్యుత్తు కనెక్షన్ ఇస్తే విద్యుత్తు షాక్ వల్ల ప్రాణం పోతుందని తెలిసి కూడా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పెట్టాడు. ఈ క్రమంలో ఈ నెల ఆదివారం 8 తేదీన ఉ 10:30 ప్రాంతంలో శ్యాంసుందర్ రెడ్డి అదే వైర్ పై బట్టలు ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. భూపాల్ రెడ్డి కి తమకు పాత కక్షలు ఉన్న నేపథ్యంలో మమ్ములను చంపాలన్న లక్ష్యం తోనే కావాలనే వైర్ కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడని, అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య భార్గవి, ఇంటి యజమాని నాగరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు. ఘటన జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్న తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి ని శనివారం అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడని, భూపాలరెడ్డి పై సెక్షన్ 103 (1) ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీ.ఐ వెంకట రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సృజనా తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ జాతరకు హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**రామాయంపేట, మార్చ్14:( మన వార్త ప్రతినిధి )**మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఘనంగా జరుగుతున్న శ్రీ పెద్దమ్మ పెద్ద రాజుల జాతర మహోత్సవానికి,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, హాజరయ్యారు. పెద్దమ్మ పెద్ద రాజులను, దర్శించుకుని ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉ ఒడాలని ఆమె ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. సామాన్య భక్తురాలిలా జాతర వీధుల్లో కలియతిరుగుతూ అక్కడి దుకాణాలను సందర్శించి షాపింగ్ చేశారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలతో ముచ్చటించి జాతరలో బొమ్మలు కొనుగోలు చేస్తూ సందడి చేశారు. జాతరకు విచ్చేసిన భక్తులను పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, BRS పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి...



**శంకరపట్నం:మార్చి14(మనవార్త ప్రతినిధి)**రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,,శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన అంతడ్పుల నరేష్(35) మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు108 అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం హన్మకొండ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.కాగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున 3:15 నిమిషాలకు మృతి చెందాడు.అతనికి భార్య పూజ ఇద్దరు ఆడపిల్లలు అభినయశ్రీ(12) అపూర్వ(8) ఉన్నారు.మృతుని తండ్రి మొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## పోలీసు సిబ్బందికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేత..



**జమ్మికుంట, మార్చి 14( మన వార్త ప్రతినిధి)**ఎండలు మండిపోతున్నాయి వడదెబ్బ తగలకుండా పట్టణ సీఐ రామకృష్ణ పోలిస్ సిబ్బందికి మాస్కులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను శనివారం అందజేశారు.రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతుంది. విదినిర్వహణలో పోలీసులకు శరీరం డీహైడ్రేషన్ కాకుండా మాస్కులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందించినట్లు సిఐ తెలిపారు.ఎండ వేడిని తట్టుకోవడానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ల కొరత సృష్టిస్తే చర్యలు



**–వాజేడు తహసీల్దార్, మేజిస్ట్రేట్ శ్రీనివాస్...**

**వాజేడు మార్చి 14 మనవార్త** గ్యాస్ సిలిండర్ ల కొరత సృష్టించి,అధిక ధరలకు అమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని వాజేడు తహసీల్దార్,మేజిస్ట్రేట్ శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలిపారు.శనివారం రోజున సాయంత్రం సమయంలో తహసీల్దార్ శ్రీనివాస్,వాజేడు పోలీస్ ఎస్సై సతీష్,డిప్యూటీ తహసీల్దార్ రాంసింగ్,ఆర్.ఐ కుమార్, జి.పి.ఓ శంకర్, అసిస్టెంట్ నాగరాజు మండల కేంద్రం పక్కనే ఉన్న జంగాలపల్లి గ్రామంలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు .భారత్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడుతూ అంతర్జాతీయ దేశాలలో యుద్ధలు జరుగుతున్న నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ లను పక్కదారి పట్టించి ,కొరత సృష్టించి అధిక ధరలు అమ్మాయినట్లతే ఎల్ పిజీ ఆర్డర్ 2000 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ,నోటీసు ఇచ్చారు. యుద్ధ పరిస్థితుల వలన గ్యాస్ కొరత వస్తుందనే ప్రచారంలో నిజం లేదని గ్యాస్ నిల్వలు మండలంలో పుష్కాలంగా ఉన్నాయని ప్రజలు ఎవరు వదంతులు నమ్మవద్దని పత్రిక ప్రకటనలో తెలిపారు.వ్యాపారస్తులు, హోటల్ వారు నిలిరంగు సిలిండర్లను మాత్రమే వడలని ఎరుపు రంగు సిలిండర్లు వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, మార్చి 14( మన వార్త ప్రతినిధి):**జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జమ్మికుంట పట్టణం కొత్తపల్లి లోని స్పందన అనాథ ఆశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు పల్లె మహేష్ గౌడ్ మాట్లాడుతూ జనం కోసం జనసేన పార్టీని ప్రియతమా నేత ఏర్పాటు చేసి నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామని అన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం జనసేన అధినేత పని చేస్తున్నారని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని,మార్పు జనసేన తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రవీణ్,మహేష్,దేవి శ్రీనివాస్,శివాజీ,అజయ్,సంతోష్,అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వొడితల ప్రణవ్..



**వీణవంక,మార్చి 14( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తితో ఉపవాస దీక్షలు చేస్తారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల ఆర్థిక వ్యవస్థను బాగు చేయడానికి ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి ద్వారా కుట్టు మిషన్ లు అందిస్తున్నామని సబ్సిడీ కింద ఎలెక్ట్రిక్ బైక్ లు అందజేస్తున్నామని అన్నారు.ఇదే విధంగా రాబోయే రోజుల్లో మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై తిరుపతి,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు,మండల అద్యక్షుడు,ఉపాధ్యక్షుడు,మండల సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీకి మరోసారి మొదటి స్థానం..



**జమ్మికుంట, మార్చి 14( మన వార్త ప్రతినిధి):**పన్నుల వసులలో జమ్మికుంట మున్సిపాలిటీ మరోసారి మొదటి స్థానం దక్కింది.రాష్ట్రంలో ఇంటి పన్నువసూళ్ళలో ఇప్పటి వరకు రెండు పర్యాయాలు ఇంటి పన్నులు పూర్తి చేయడం ఒక చరిత్ర అని, అది జమ్మికుంట మునిసిపాలిటిలో చేయడం గర్వకారణమని జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను వసూళ్ళలో పూర్తి చేసి, ఈ ఆర్థిక సంవత్సరంలో 31 మార్చి పూర్తికాక ముందే ఈ నెల 13న పూర్తి చేసి ఒక చరిత్రను సృష్టించడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. మేనేజర్ జి. రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సూపర్ వైజర్లు వికాస్,రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, వాణి, శ్రీనివాస్,సానిటర్ ఇన్స్పెక్టర్ మహేశ్, సదానందశ్రీ లతో పాటు వార్డ్ ఆఫీసర్లకు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి,మరియు పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదలకు మేలు..

**– ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రణవ్...**

**జమ్మికుంట//హుజూరాబాద్,మార్చి14( మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లిచ్చి వారిని ఆదుకుంటున్నామని తద్వారా ఇళ్లు కట్టుకోవాలనుకున్న వారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజూరాబాద్ మండల పరిధిలోని శాలపల్లి (ఇందిరానగర్),కాట్రపల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏళ్ల కల నెరవేరుతున్న సందర్భంలో లబ్ధిదారులు ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో సొంతింటి కల అనేది మనిషి ముఖ్య ఉద్దేశ్యమని దాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చడం పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని,వారి ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని సూచించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సమస్యలకు పరిష్కారం చూపెడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,సర్పంచులు,వార్డు సభ్యులు మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**జహీరాబాద్, మార్చి 14 (మన వార్త):** ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందినట్లు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ యం కాశీనాథ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చంద్రప్ప తండ్రి రామ చంద్రప్ప (బుడగ జంగం) (45), నివాసం బీదర్ జిల్లా చిదుగుప్ప తాలూకా, గ్రామం కర్కనేల్లి అనే వ్యక్తి కెఏ 39 వి 4496 అనే ద్విచక్ర వాహనం పై అతి వేగంగా, అజాగ్రత్తగా జహీరాబాద్ వైపు వస్తుండగా అదుపు తప్పి మల్చల్మ తండా శివారులో విద్యుత్తు స్థంభానికి ఢీకొన్నాడు. స్థానికుల సహకారంతో 108 అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విధుల్లో ఉన్న వైద్యుడు పరిశీలించి క్షతగాత్రుడు చనిపోయినట్లు ధృవీకరించారు. మృతుని భార్య సంకోలే జయమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతల మీద సర్పంచులు అవగాహన కలిగి ఉండాలి :సిఐ రవికుమార్




**గజ్వేల్ మార్చ్ 14 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ శనివారం స్థానిక గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులతో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలోని ప్రవేశ మార్గాలు మరియు నిష్క్రమణ మార్గాల వద్ద విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల అపరిచిత వ్యక్తుల కదలికలను గమనించవచ్చని, నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతి వేగంతో వాహనాలు నడపడం వంటి పనులు చేయకుండా చూడాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని హెచ్చరించారు. గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నిలిపివేయాలని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేకాట లేదా ఇతర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు గ్రామాలు వేదిక కాకూడదని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# చిన్నారిని చేయొద్దు పెళ్లికూతురు..

**- బాల్య వివాహాలు చేస్తే కఠినచర్యలు:ఎస్ఐ శేఖర్ రెడ్డి....**

**శంకరపట్నం:మార్చి14(మనవార్త ప్రతినిధి)**18ఏండ్ల వయస్సు నిండకుండా బాలికలకు వివాహం చేయడం




చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలకు పాల్పడితే తల్లితండ్రులతోపాటు భర్త అత్తమామలపై కేసులు నమోదు చేస్తామని కేశవపట్నం శేఖర్ రెడ్డి అన్నారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు పరిధిలోని ఓ కళ్యాణ వేదికలో ముద్రవేణి రాజ్ కుమార్ (25)సంవత్సరాలు అను వ్యక్తి ఒక మైనర్ బాలికతో చట్ట విరుద్ధంగా వివాహం జరిపినట్లు ఐసీడిఎస్ సూపర్వైజర్ చెన్నూరి పద్మ శనివారం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ వివాహం మైనర్ బాలిక తల్లిదండ్రులు నరేడ్ల స్వప్న-శ్రీనివాసులు నిర్వహించినట్లు ప్రాథమికంగా తెలిసినందున, ప్రొహిబిషన్ ఆఫ్ చిల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 ప్రకారం మైనర్ బాలిక తల్లిదండ్రులు, పెళ్ళికొడుకు, అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్యాస్ సిలిండర్ల కోసం ఎవరు ఆందోళన చెందవద్దు...




**చేగుంట మార్చి 14 ( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలంలో గృహ అవసరాలకు గ్యాస్ ఎటువంటి కొరత లేదని తహసిల్దార్ శివప్రసాద్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీని శనివారం ఆయన తనిఖీ చేసి నిల్వలను పరిశీలించారు. అందరికీ సరిపడా సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని ఆయన అన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

**-మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తా....**

**-ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిఆర్పి అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న....**

**గజ్వేల్ మార్చ్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగపూర్ మజీద్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గజ్వేల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, రంజాన్ మాసం పవిత్రమాసమని, మైనారిటీ సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పాటుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మైనార్టీల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 119 ఎమ్మెల్యేలలో నియోజకవర్గంలో ఉంటూ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండని ఏకైక ఎమ్మెల్యే కేసీఆర్ అని, గజ్వేల్ లో బిఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తామని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్, టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు తుప్పతి భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు తుప్పతి శ్వేతా, టిఆర్ పి పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు ఆకుల అనిల్ కుమార్, సంపత్, గడ్డం వెంకటేష్, టిఆర్పి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలపై మెగా సోదాలు 'ఆపరేషన్ వజ్రప్రహార్' నిర్వహణ



**శ్రీకాకుళం:** జిల్లాలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు మరియు విక్రయాలను అరికట్టేందుకు శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ మరియు ఐజీపీ ఆర్.కే. రవి కృష్ణ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాలతో "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా శనివారం పలు ప్రాంతాల్లో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఆముదాలవలస రైల్వే స్టేషన్, మెట్టకవలస, నరసన్నపేట హాడ్కో కాలనీ, వెలమ వీధి, సోంపేట బిరుసువాడ వీధులు మరియు పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షణ చేస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలు మరియు వాహనాలపై తనిఖీలు చేపట్టారు. డ్రోన్ కెమెరాల సహాయంతో కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించారు. సోదాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన కాలనీలలో మొత్తం 650 ఇళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో పార్క్ చేసిన వాహనాలను పరిశీలించి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు తదితరంగా మొత్తం 456 వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. పత్రాలు సక్రమంగా లేని 58 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అదేవిధంగా 980 మందిని తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు. ఇదే సమయంలో ఆముదాలవలస మెట్టకవలస ప్రాంతంలోని ఒక ఇంటిలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 16 అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రత్యేక బృందాలు పాల్గొని విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" చేపట్టారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం కలిసి పోరాడాలని పోలీసులు పిలుపునిచ్చారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా లేదా విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలపై సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## కర్నూలులో విషాదం ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య



**-కుటుంబ కలహాలే కారణమని అనుమానం...**

**-చెరువులోకి తోసి తానూ దూకిన తల్లి.....**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.....**

**కర్నూలు:** ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను చంపి అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో గార్గేయపురం ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం గార్గేయపురం గ్రామానికి చెందిన రాజేశ్వరి (35) అనే వివాహితకు కుటుంబ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం ఆమె తన ఇద్దరు కుమారులు అబ్రహం (3), సుకుమార్ (6)లను తీసుకుని గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లింది. అక్కడ ఇద్దరు పిల్లలను చెరువులోకి తోసి అనంతరం తానూ చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో చెరువులో నుంచి ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాల కారణంగానే ఈ ఘటన జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పెరుగు తింటే
## ఆరోగ్యానికి ఎన్నో లాభాలు




**-జీర్ణక్రియకు మేలు చేసే ఆహారం...**
**-శరీరానికి చల్లదనం అందించే గుణం...**
**-ఎముకలు బలపడేందుకు సహాయం....**

**డెస్క్:** పెరుగు మన దైనందిన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ పెరుగు తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగు జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే పెరుగు శరీరానికి సహజంగా చల్లదనాన్ని అందిస్తుంది. ముఖ్యంగా వేసవికాలంలో పెరుగు తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. దాహం, అలసట తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. పెరుగులో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలు, పళ్లు బలంగా ఉండటానికి దోహదపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా పెరుగు కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ప్రతిరోజూ ఆహారంలో పెరుగు చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రోటీన్ ఆహారం శరీరానికి ఎంత అవసరం!



**-కండరాల బలానికి ప్రోటీన్ కీలకం...**
**-శక్తిని అందించే ముఖ్య పోషకం...**
**-రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా చేర్చాలి...**

**డెస్క్:** మన శరీరానికి అవసరమైన ముఖ్య పోషకాలలో ప్రోటీన్ ఒకటి. కండరాల నిర్మాణం, శరీర కణాల పునరుద్ధరణ, శక్తి ఉత్పత్తి వంటి అనేక ముఖ్య ప్రక్రియలకు ప్రోటీన్ అవసరం. అందుకే రోజువారీ ఆహారంలో సరిపడా ప్రోటీన్ ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలలో గుడ్లు, చేపలు, మాంసం, పప్పులు, శనగలు, పెసర్లు, పాలు, పెరుగు వంటి పదార్థాలు ముఖ్యమైనవి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందించి కండరాలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పిల్లలు, యువకులు, క్రీడాకారులు ప్రోటీన్ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అలాగే జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ప్రోటీన్ ఆహారం సహాయపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇది కడుపు నిండిన భావనను ఎక్కువసేపు ఉంచి అతిగా తినకుండా నియంత్రిస్తుంది. కాబట్టి సమతుల ఆహారంలో భాగంగా ప్రతిరోజూ ప్రోటీన్ ఉన్న పదార్థాలను చేర్చుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# గర్భధారణలో పుచ్చకాయ తినవచ్చా?



**-శరీరానికి నీటి శాతం అందించే పండు...**
**-పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం...**
**-పరిమితంగా తీసుకుంటే ప్రయోజనం...**

**డెస్క్:** గర్భధారణ సమయంలో ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ సమయంలో తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో చాలా మందికి పుచ్చకాయ గర్భధారణలో తినవచ్చా అనే సందేహం ఉంటుంది. వైద్య నిపుణుల ప్రకారం గర్భిణీలు పుచ్చకాయను పరిమితంగా తీసుకోవచ్చు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేసవికాలంలో గర్భిణీలకు దాహం, అలసట తగ్గించడంలో పుచ్చకాయ ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఏ, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉండటం వల్ల శరీరానికి శక్తిని అందిస్తుంది. అలాగే పుచ్చకాయ జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో వచ్చే మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ఇది కొంతవరకు ఉపయోగపడుతుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడంలో కూడా ఇది సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే పుచ్చకాయను ఎక్కువగా తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్న గర్భిణీలు వైద్యుల సలహా తీసుకుని మాత్రమే తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. కాబట్టి గర్భధారణ సమయంలో పుచ్చకాయను శుభ్రంగా కడిగి, పరిమితంగా తీసుకుంటే శరీరానికి చల్లదనం, పోషకాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఎండాకాలంలో నీరు తాగడం
# ఎందుకు ముఖ్యం!



**-శరీరాన్ని చల్లగా ఉంచే సహజ మార్గం...**
**-డీహైడ్రేషన్ సమస్యలకు చెక్...**
**-ఆరోగ్యానికి అవసరమైన సరళ అలవాటు...**

**డెస్క్:** ఎండాకాలం వచ్చేసరికి ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీటి లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అందుకే వేసవికాలంలో ఎక్కువగా నీరు తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రోజంతా తగినంత నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు దూరంగా ఉంటాయని చెబుతున్నారు. వేసవిలో ఎక్కువగా చెమటలు పడటం వల్ల శరీరంలోని నీరు త్వరగా తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని డీహైడ్రేషన్ అంటారు. ఇది తలనొప్పి, అలసట, తల తిరగడం వంటి సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడంలో కూడా నీరు కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి కూడా నీరు అవసరం. అందుకే వేసవికాలంలో నీరు తాగడాన్ని అలవాటుగా మార్చుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే నీటితో పాటు కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజ పానీయాలు కూడా వేసవిలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరానికి చల్లదనాన్ని అందించి శక్తిని నిలబెట్టడంలో సహాయపడతాయి. కాబట్టి ఎండాకాలంలో శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తగినంత నీరు తాగడం చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

# బంగారం, వెండి ధరలు తగ్గుదల



**హైదరాబాద్,** అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో మార్పులు, రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వంటి కారణాలతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఈ విలువైన లోహాల ధరలు కిందకు దిగుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 14 ఉదయం సుమారు పది గంటల పది నిమిషాల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇరవై నాలుగు క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర ఒక లక్ష యాభై తొమ్మిది వేల ఆరు వందల అరవై రూపాయలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోలిస్తే వెయ్యి ముప్పై రూపాయల మేర తగ్గుదల నమోదైంది. అలాగే ఇరవై రెండు క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర ఒక లక్ష నలభై ఆరు వేల మూడు వందల యాభై రూపాయలుగా ఉంది. ఇది నిన్నటి ధరతో పోలిస్తే తొమ్మిది వందల యాభై రూపాయలు తగ్గింది. వెండి ధరలు కూడా ఈ రోజు తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల వద్ద ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర సుమారు రెండు లక్షల ఎనభై వేల రూపాయలుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు రోజువారీగా మారుతూ ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు చేసే ముందు తాజా ధరలు తెలుసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# రికార్డు స్థాయిలో వాహనాల అమ్మకాలు




**న్యూఢిల్లీ,** భారత ఆటోమొబైల్ పరిశ్రమ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో వాహనాల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా ప్రయాణికుల కార్ల విభాగంలో అమ్మకాలు గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నెలలో నాలుగు చక్రాల వాహనాల అమ్మకాలు మొత్తం నాలుగు లక్షల పదిహేడు వేల ఏడు వందల ఐదు యూనిట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఫిబ్రవరి నెలతో పోలిస్తే ఇది సుమారు పది శాతం వృద్ధిని సూచిస్తోంది. ఈ విభాగంలో మారుతి సుజుకి సంస్థ అగ్రస్థానంలో కొనసాగుతోంది. వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగడం, మార్కెట్‌లో కొత్త మోడళ్ల ప్రవేశం ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేవలం కార్ల విభాగం మాత్రమే కాకుండా ద్విచక్ర వాహనాల అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. ఫిబ్రవరి నెలలో రెండు చక్రాల వాహనాల అమ్మకాలు మొత్తం పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక వేల నాలుగు వందల ఆరు యూనిట్లకు చేరుకుని ముప్పై ఐదు దశాంశ రెండు శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఈ విభాగంలో హీరో మోటోకార్ప్ సంస్థ ముందంజలో నిలిచింది. అదే విధంగా మూడు చక్రాల వాహనాల అమ్మకాలు కూడా పెరిగాయి. ఫిబ్రవరి నెలలో ఈ విభాగంలో డెబ్బై నాలుగు వేల ఐదు వందల డెబ్బై మూడు యూనిట్లు అమ్ముడై సుమారు ఇరవై తొమ్మిది శాతం వృద్ధి నమోదైంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడడం, ఈ-కామర్స్ డెలివరీ సేవల కోసం చిన్న వాహనాల అవసరం పెరగడం వంటి అంశాలు ఈ పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. మొత్తం మీద భారత రవాణా రంగం వేగంగా విస్తరిస్తోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# మార్చి 17న పోకో ఎక్స్8 ప్రో సిరీస్ విడుదల




**న్యూఢిల్లీ,** స్మార్ట్‌ఫోన్ ప్రియులు ఎదురుచూస్తున్న పోకో ఎక్స్8 ప్రో సిరీస్ విడుదలకు తేదీ ఖరారైంది. మార్చి 17న సాయంత్రం ఐదు గంటల ముప్పై నిమిషాలకు ఈ కొత్త ఫోన్లను భారత్‌లో విడుదల చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ సిరీస్‌లో పోకో ఎక్స్8 ప్రో, పోకో ఎక్స్8 ప్రో మ్యాక్స్ అనే రెండు మోడళ్లు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా బ్యాటరీ సామర్థ్యం, గేమింగ్ పనితీరుపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సిరీస్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం బ్యాటరీ సామర్థ్యం. పోకో ఎక్స్8 ప్రో మ్యాక్స్ మోడల్‌లో తొమ్మిది వేల మిల్లీ యాంపియర్ గంటల భారీ బ్యాటరీని అమర్చారు. ఒకసారి ఛార్జ్ చేస్తే మూడు రోజుల వరకు పనిచేస్తుందని సంస్థ పేర్కొంది. దీనికి తోడు వంద వాట్ల వేగవంతమైన ఛార్జింగ్ సౌకర్యం కూడా ఉంది. పోకో ఎక్స్8 ప్రో మోడల్‌లో ఆరు వేల ఐదు వందల మిల్లీ యాంపియర్ గంటల బ్యాటరీని అందించారు. ఇది కూడా రెండు రోజుల వరకు ఉపయోగించవచ్చని చెబుతున్నారు. పనితీరు విషయంలో కూడా ఈ ఫోన్లలో శక్తివంతమైన ప్రాసెసర్లు ఉపయోగించారు. ఎక్స్8 ప్రో మ్యాక్స్ మోడల్‌లో మీడియాటెక్ తయారుచేసిన డైమెన్సిటీ తొమ్మిది వేల ఐదు వందల ఎస్ ప్రాసెసర్‌ను అమర్చారు. ఎక్స్8 ప్రో మోడల్‌లో డైమెన్సిటీ ఎనిమిది వేల ఐదు వందల అల్ట్రా ప్రాసెసర్ ఉంటుంది. ఈ రెండు ఫోన్లు కూడా అధిక ఫ్రేమ్ రేటుతో గేమింగ్‌ను సపోర్ట్ చేస్తాయి. మార్వెల్ అభిమానుల కోసం ప్రత్యేకంగా ఐరన్ మాన్ ఎడిషన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ ప్రత్యేక మోడల్ వెనుక భాగంలో ఐరన్ మాన్ లోగోతో పాటు ప్రత్యేక ఆకృతిలో రూపకల్పన చేయబడుతుంది. డిస్‌ప్లే విషయానికి వస్తే ఆరు దశాంశ ఎనిమిది మూడు అంగుళాల అమోలెడ్ తెర, ఒకటి దశాంశ ఐదు కే స్పష్టత, వంద ఇరవై హెర్ట్జ్ రిఫ్రెష్ రేటుతో ఈ ఫోన్లు వస్తాయి. గరిష్టంగా మూడు వేల ఐదు వందల నిట్స్ ప్రకాశం అందుతుంది. కెమెరా విభాగంలో యాభై మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, ఎనిమిది మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ కెమెరా ఉంటాయి. సెల్ఫీల కోసం ఇరవై మెగాపిక్సెల్ ముందుభాగ కెమెరాను అందించారు. ధర విషయానికి వస్తే పోకో ఎక్స్8 ప్రో మోడల్ ధర సుమారు ముప్పై ఐదు వేల రూపాయల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఎక్స్8 ప్రో మ్యాక్స్ మోడల్ ధర సుమారు నలభై రెండు వేల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. విడుదలైన వెంటనే ఈ ఫోన్లు ప్రముఖ ఈ-కామర్స్ వేదిక ద్వారా విక్రయానికి అందుబాటులోకి రానున్నాయి.

# పెట్రోల్ కొరత లేదని కేంద్రం స్పష్టం




**న్యూఢిల్లీ,** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందనే వార్తలపై కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ స్పష్టత ఇచ్చింది. దేశంలోని అన్ని ఇంధన విక్రయ కేంద్రాల్లో తగినంత నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కేంద్రం తెలిపింది. ఈ మేరకు పౌరులకు కొన్ని ముఖ్య సూచనలు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. చమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని కేంద్రం వెల్లడించింది. అందువల్ల భవిష్యత్తు అవసరాల కోసం పెట్రోల్ లేదా డీజిల్‌ను ఇళ్లలో నిల్వ చేసుకోవద్దని ప్రజలను కోరింది. ఇలా నిల్వ చేయడం ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించింది. పెట్రోల్ బంకుల వద్ద అనవసర రద్దీని సృష్టించకుండా సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని సూచించింది. ఇంధన సరఫరా, రవాణా ప్రక్రియలో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ముఖ్యంగా పెట్రోల్ బంకుల వద్ద నిబంధనలను ఉల్లంఘించే వారిపై, అనధికారికంగా ఇంధనాన్ని తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అలాగే చమురు సంస్థలు సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ఇంధన పంపిణీ నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది.

## టాలీవుడ్ 'హిట్ మెషీన్' అనిల్ రావిపూడి టీవీలోనూ రికార్డులు




**హైదరాబాద్,** తెలుగు సినిమా పరిశ్రమలో వినోదాత్మక చిత్రాలకు కొత్త శైలిని తీసుకొచ్చిన దర్శకుల్లో అనిల్ రావిపూడి ప్రముఖుడు. తన సినిమాల్లో వినోదం, యాక్షన్, కుటుంబ భావోద్వేగాలను సమతుల్యంగా మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన చిత్రాలు థియేటర్లలోనే కాకుండా బుల్లితెరపై కూడా మంచి ఆదరణ పొందుతున్నాయి. తాజాగా విడుదలైన టీఆర్పీ గణాంకాలు చూస్తే అనిల్ రావిపూడి సినిమాలకు టెలివిజన్‌లో కూడా విశేషమైన క్రేజ్ ఉన్నట్టు స్పష్టమవుతోంది. దర్శకుడిగా తొలి చిత్రమైన 'పటాస్' నుంచే అనిల్ రావిపూడి తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కళ్యాణ్ రామ్ హీరోగా వచ్చిన ఈ చిత్రం టెలివిజన్‌లో ప్రసారమైనప్పుడు 9.3 టీఆర్పీ సాధించింది. అనంతరం సాయి ధరమ్ తేజ్ హీరోగా వచ్చిన 'సుప్రీమ్' సినిమా బుల్లితెరపై 15.4 టీఆర్పీ నమోదు చేసింది. రవితేజ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'రాజా ది గ్రేట్' చిత్రం టీవీలో ప్రసారమైనప్పుడు 18.4 టీఆర్పీ సాధించి మంచి స్పందనను అందుకుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన 'ఎఫ్ టూ □ ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్' సినిమాలో వెంకటేష్, వరుణ్ తేజ్‌ల వినోదం ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో టెలివిజన్‌లో 18.6 టీఆర్పీ నమోదు చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా వచ్చిన 'సరిలేరు నీకెవ్వరు' చిత్రం మాత్రం బుల్లితెరపై భారీ రికార్డు సృష్టించింది. ఈ సినిమా 24.2 టీఆర్పీ సాధించి అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక టీఆర్పీ రేటింగ్ పొందిన చిత్రంగా నిలిచింది. ఈ ఫ్రాంచైజీలో వచ్చిన రెండో భాగం 'ఎఫ్ త్రీ' టెలివిజన్‌లో 9.3 టీఆర్పీ సాధించింది. నందమూరి బాలకృష్ణతో చేసిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి' కూడా బుల్లితెరపై 9.9 టీఆర్పీ నమోదు చేసి మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విక్టరీ వెంకటేష్‌తో మరోసారి కలిసి చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం టెలివిజన్‌లో 18.3 టీఆర్పీ సాధించింది. అలాగే మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రం కూడా 14.2 టీఆర్పీతో మంచి విజయాన్ని నమోదు చేసింది. ఈ గణాంకాలు చూస్తే అనిల్ రావిపూడి సినిమాలు కేవలం థియేటర్లలో మాత్రమే కాకుండా టెలివిజన్ ప్రేక్షకులను కూడా సమానంగా ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. వినోదానికి ప్రాధాన్యం ఇచ్చే ఆయన చిత్రాలకు బుల్లితెరపై కూడా భారీ ఆదరణ లభించడం విశేషంగా భావిస్తున్నారు.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్‌పై భారీ అంచనాలు




**హైదరాబాద్,** రెండు తెలుగు రాష్ట్రాల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన నటించిన సినిమాలు ఫలితం ఎలా ఉన్నా అభిమానుల్లో ఉత్సాహం మాత్రం తగ్గదు. ఒక మంచి సినిమా పడితే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావం చూపుతుందో దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన 'గబ్బర్ సింగ్' చిత్రం ఇప్పటికే నిరూపించింది. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అయితే విడుదల విషయంలో కొంత ఆలస్యం కావడంతో అభిమానులు మరింత ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి కొన్ని పాటలు విడుదలయ్యాయి. కానీ 'గబ్బర్ సింగ్'లోని పాటల మాదిరిగా అన్ని పాటలకు భారీ స్థాయిలో స్పందన రాకపోవడం గమనార్హం. కొన్ని పాటలకు మిశ్రమ స్పందన మాత్రమే రావడంతో ఇప్పుడు సినిమా హైప్‌ను పెంచే బాధ్యత ట్రైలర్‌పై పడింది. ప్రస్తుతం అభిమానులందరూ 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంలోని మొదటి దర్శనం మాదిరిగా మాస్ ఎలిమెంట్స్‌తో కూడిన ట్రైలర్ వస్తే ఒక్కసారిగా సినిమాపై భారీ హైప్ ఏర్పడే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించే బాధ్యత దర్శకుడు హరీష్ శంకర్‌పై ఉందని చెప్పవచ్చు. గతంలో 'గబ్బర్ సింగ్' టీజర్ చిన్న చిన్న సంభాషణలతోనే పెద్ద సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అదే తరహా మ్యాజిక్‌ను ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్‌లో కూడా పునరావృతం చేయగలిగితే సినిమా విడుదలకు ముందే భారీ మైలేజ్ దక్కే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మొత్తంగా చూస్తే ఇప్పటికే భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రానికి ట్రైలర్ కీలకంగా మారింది. ట్రైలర్ ఎలా ఉంటుందో, అది అభిమానులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో అన్నదానిపై ఇప్పుడు సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## ఈడెన్ గార్డెన్స్ అద్భుతానికి 25 ఏళ్లు..



**హైదరాబాద్,** భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిన ఈడెన్ గార్డెన్స్ అద్భుతానికి నేటితో ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. రెండు వేల ఒకటో సంవత్సరంలో ఆస్ట్రేలియా జట్టుపై ఫాలో ఆన్ ఆడుతూ భారత జట్టు సాధించిన ఆ చారిత్రక విజయం టెస్టు క్రికెట్ చరిత్రలోనే గొప్ప పునరాగమనాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించిన మాజీ భారత బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు. మార్చి పద్నాలుగో తేదీ రెండు వేల ఒకటో సంవత్సరంలో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో నాలుగో రోజు ఆట ప్రారంభమైనప్పుడు భారత జట్టు ఓటమి అంచున నిలిచింది. తొలి టెస్టులో ఓటమి పాలైన భారత్ రెండో టెస్టులో ఫాలో ఆన్ ఆడుతోంది. నాలుగో రోజు ఉదయం భారత్ స్కోరు రెండు వందల యాభై నాలుగు పరుగులకు నాలుగు వికెట్లు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా ఇరవై పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో ఆరు వికెట్లు మాత్రమే ఉండటంతో ఆస్ట్రేలియా విజయం ఖాయమని అందరూ భావించారు. అయితే ఓవర్‌నైట్ స్కోరు నూట తొమ్మిది పరుగులతో క్రీజులో ఉన్న లక్ష్మణ్ అసాధారణమైన పోరాటాన్ని ప్రదర్శించాడు. అతనికి తోడుగా రాహుల్ ద్రవిడ్ కూడా అద్భుతంగా నిలిచాడు. ఈ ఇద్దరూ కలిసి ఆస్ట్రేలియా బౌలర్లను అలసటకు గురి చేస్తూ భారత స్కోరు బోర్డును వేగంగా ముందుకు నడిపించారు. లక్ష్మణ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడి టెస్టు క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ప్రదర్శన చేశాడు. ఈ చారిత్రక భాగస్వామ్యాన్ని గుర్తు చేసుకుంటూ లక్ష్మణ్ సామాజిక మాధ్యమంలో స్పందించాడు. ఇరవై ఐదు సంవత్సరాల క్రితం ఈడెన్ గార్డెన్స్‌లో తాను, రాహుల్ కలిసి నిర్మించిన భాగస్వామ్యం ఎప్పటికీ ప్రత్యేకమని తెలిపాడు. ఓటమి ఖాయమనుకున్న సమయంలో తాము నమ్మకం, సహనం, పట్టుదలతో పోరాడామని పేర్కొన్నాడు. ఆ భాగస్వామ్యం కేవలం పరుగుల గురించి మాత్రమే కాకుండా పరస్పర నమ్మకం, జట్టు భావన, ప్రతి సెషన్ కోసం పోరాడే సంకల్పం గురించి కూడా అని చెప్పాడు. రాహుల్ ద్రవిడ్‌తో కలిసి ఆ చారిత్రక ప్రయాణంలో భాగమవడం తనకు గర్వకారణమని లక్ష్మణ్ తెలిపాడు. క్రికెట్‌లో పునరాగమనాలు ఎప్పుడైనా సాధ్యమేనని గుర్తుచేసిన మ్యాచ్ అదే అని ఆయన పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో లక్ష్మణ్ అద్భుతంగా ఆడి రెండు వందల ఎనభై ఒకటి పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ సమయంలో అది భారత ఆటగాడు చేసిన అత్యధిక టెస్టు స్కోరుగా నిలిచింది. మరోవైపు రాహుల్ ద్రవిడ్ వంద ఎనభై పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఈ ఇద్దరి భాగస్వామ్యంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను ఆరు వందల యాభై ఏడు పరుగులకు ఏడు వికెట్ల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో దిగిన ఆస్ట్రేలియా జట్టు రెండు వందల పన్నెండు పరుగులకే కుప్పకూలింది. హర్భజన్ సింగ్ ఆరు వికెట్లతో చెలరేగి భారత జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

## 'లైన్స్ ఆఫ్ లెగసీ' థీమ్‌తో కేకేఆర్ కొత్త జెర్సీ







**హైదరాబాద్,** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు ముందు మూడుసార్లు విజేతగా నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తమ కొత్త జెర్సీని ఆవిష్కరించింది. 'లైన్స్ ఆఫ్ లెగసీ' అనే ప్రత్యేక భావనతో రూపొందించిన ఈ జెర్సీ జట్టు చరిత్రలోని మరపురాని ఘట్టాలను ప్రతిబింబించేలా రూపకల్పన చేయడం విశేషం. జట్టు ప్రయాణంలో చోటుచేసుకున్న చారిత్రక క్షణాలను గీతల రూపంలో జెర్సీపై ప్రతిబింబింపజేయడం ద్వారా దీన్ని వినూత్నంగా తీర్చిదిద్దారు. ఈ జెర్సీ రూపకల్పనలో జట్టు చరిత్రలో నిలిచిపోయిన ఎన్నో అద్భుత క్షణాలను గుర్తు చేసే అంశాలను చేర్చారు. ఐపీఎల్ తొలి సీజన్‌లో న్యూజిలాండ్‌కు చెందిన బ్రెండన్ మెకల్లమ్ ఆడిన విధ్వంసకర ఇన్నింగ్స్ నుంచి, భారత ఆటగాడు రింకూ సింగ్ చివరి ఓవర్లో వరుసగా ఐదు సిక్సర్లు కొట్టి జట్టుకు అద్భుత విజయం అందించిన ఘట్టం వరకు అనేక స్మరణీయ సందర్భాలను గీతల రూపంలో జెర్సీపై పొందుపరిచారు. ఈ గీతలన్నీ కలిపి చూస్తే కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పేరుకు సంక్షిప్త రూపంగా ఉండే అక్షరాలను సూచించేలా ప్రత్యేకంగా రూపొందించారు. అభిమానులు ఈ జెర్సీని ధరించడం ద్వారా జట్టు చరిత్రలోని ఒక భాగాన్ని తమతో తీసుకెళ్తున్నట్టుగా భావించాలనే ఉద్దేశంతో దీన్ని రూపొందించినట్లు జట్టు యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా జట్టు ముఖ్య కార్యనిర్వాహక అధికారి వెంకీ మైసూర్ మాట్లాడుతూ ఈ జెర్సీ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు సుదీర్ఘ ప్రయాణాన్ని, జట్టు ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. జట్టు సాధించిన విజయాలు, అభిమానుల మద్దతు కలిసి ఈ వారసత్వాన్ని నిర్మించాయని ఆయన పేర్కొన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈ నెల 29న ముంబై నగరంలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జట్టుతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అనంతరం ఏప్రిల్ 2న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో ఈ సీజన్‌లో తొలి హోం మ్యాచ్‌లో తలపడనుంది. ఇక ఈ సీజన్ వేలంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, శ్రీలంక వేగబౌలర్ మతీశ పతిరణ, వెస్టిండీస్ ఆటగాడు రోవ్‌మన్ పావెల్ వంటి కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు మరింత బలంగా మారింది. దీంతో ఈసారి కూడా టైటిల్ కోసం జట్టు బలంగా పోటీ ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com